నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 25 జనవరి 2025 | పేజీలు 8

## రెడ్‌క్రాస్ చైర్మన్‌గా వాకాటి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



నెల్లూరు క్రాస్ చైర్మన్‌గా వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం రెడ్ క్రాస్ ఆవరణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొని ఆయన్ని అభినందించారు. అదేవిధంగా ఆయనతోపాటు వైస్ చైర్మన్‌గా జనార్ధన్ రాజు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

### కమిషనర్‌ను కలిసిన
## నూతన డీఎస్పీ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నెల్లూరు నగర్ డీఎస్పీ సింధుప్రియ నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజను కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.

### ఏ నియోజకవర్గం లేనివిధంగా
## సర్వేపల్లి అభివృద్ధి చేస్తాం
### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరులోని ఏ నియోజకవర్గం లేనివిధంగా సర్వేపల్లి అభివృద్ధి కోసం పాటుపడుతున్న తనపై మాజీ మంత్రి కాకాణి ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవడం ఏమిటిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం వద్ద ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి కాకాణి తన రాజకీయ జీవితం మొత్తంలో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మంత్రిగా ఏం చేశారో, తాను ఓడినా, గెలిచినా ఏం చేశానో చర్చకు రావాలన్నారు. అంతేకానీ అనవసరంగా

-మిగతా 2లో





# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా కోవూరు

- ప్రశాంతి రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
- అవినీతిపరుల కొమ్ము కాస్తారా ?
- మాజీ అయ్యాక ప్రసన్నకు మతిభ్రమించింది
- నీ ఉడత ఊపులకు మేం భయపడం
- అధికారులను దుర్భాషలాడడం సంస్కారమా ప్రసన్నా ?
- ప్రసన్న, కాకాణిలపై ధ్వజమెత్తిన కోవూరు టీడీపీ నేతలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒకే అంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి సైతం టీడీపీ కండువా కప్పుకునేందుకు రెడీగా ఉన్నారని టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి అన్నారు. ఏ మాట్లాడాలో తెలియని కన్ఫ్యూజన్‌లో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్నారని, కోవూరు నియోజకవర్గంలో అవినీతి లేదని, అవినీతి రహిత పాలన అందుతుందని ఘాటుగా స్పందించారు. మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో తనను అడుగు పెట్టనీయని ప్రసన్న తరపున మాజీ మంత్రి కాకాణి వకాల్తా పుచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దాదాపు 8 వేల మందికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు, 100 మందికి పైగా దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు ఇచ్చిన ప్రశాంతి రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనిగిరి రిజర్వాయర్‌లో కేజీఎఫ్ సినిమా తరహాలో గ్రావెల్ తవ్వి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకులు ఏ సర్పంచుల కోసం అయితే ఈ ధర్నా చేపట్టారో వారే సమావేశంలో లేరన్నారు. అనంతరం టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న పాలనలో అవినీతిలో టాప్ రేటింగ్‌లో ఉన్న కోవూరు నియోజకవర్గం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక, అవినీతి రహితంగా మారిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చెబుతున్న మాటలు వింటుంటే తన హయాంలో జరిగిన అవినీతి గురించి తానే చెబుతున్నట్టు ఉందన్నారు. 151 నుంచి 11 స్థానాలకు దిగజారిన వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా



-మిగతా 2లో

## ఘరానా దొంగ అరెస్ట్
### రూ.52 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం
### నగర డీఎస్పీ సింధుప్రియ వెల్లడి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

బంగారు ఆభరణాలను అమ్మి పెట్టాలని చెప్పిన వ్యక్తి నుంచి.. ఆ బంగారాన్ని దొంగలించి తప్పించుకొని తిరుగుతున్న ఓ ఘరానా దొంగను చిన్న బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.52 లక్షలు విలువ చేసే 660 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నగర డీఎస్పీ సింధుప్రియ తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నెల్లూరు వాకర్స్ రోడ్డుకు చెందిన షేక్ జాకీర్ వెంకటేశ్వరపురంకు చెందిన ముజాఫర్ వద్ద ఉన్న బంగారాన్ని దొంగలించి తనకు ఏమీ తెలియనట్లు బుకాయించాడని తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

-మిగతా 2లో

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు
## పకడ్బందీగా ఏర్పాట్లు
### జాయింట్ కలెక్టర్ కార్తీక్
### పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు పరిశీలన

2లో



## కెనాల్ వద్ద షాపులు ఏర్పాటు చేయొద్దు
### జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద షాపులు ఏర్పాటు వలన వచ్చే వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు వస్తాయని ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ వైసీపీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద షాపుల ఏర్పాటులో ఉన్న సాంకేతిక, న్యాయ సమస్యలను వివరించారు. గత ప్రభుత్వంలో అక్కడ సువిశాలమైన రోడ్డును ర్పాటు చేసి జాఫర్ సాహెబ్ కెనాల్ పక్కన గ్రీనరీ,

-మిగతా 2లో

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జాయింట్ కలెక్టర్ కార్తీక్ - పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు పరిశీలన

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2047 విజన్ ఆంధ్ర ప్రణాళిక అమలు లక్ష్యాలకు అనుగుణంగా శకటాల ప్రదర్శన, స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పది స్టాళ్లు, పది శకటాలను ఆయా శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకోవాలని సూచించారు. మీడియా, విఐపి గ్యాలరీ ఏర్పాట్లు, సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, టాయిలెట్లు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖల విభాగాధిపతులు సమన్వయంతో పనిచేసి వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు చేపట్టిన ఏర్పాట్లను అధికారులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు



లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాల ప్రదర్శన, పోలీసుల గౌరవ వందనం వంటి అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జేసీతోపాటు ఏఎస్పీ మునిరాజా, డీఎస్పీ చంద్రమోహన్, డీఆర్ఓ ఉదయభాస్కరరావు, ఆర్డీవో అనూష, డ్వామా, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారులు గంగాభవాని, నాగరాజకుమారి, డీఎం అండ్‌హెచ్‌ఓ సుజాత, డిప్యూటీ డీఈవో ప్రసన్నలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానా : కమిషనర్ సూర్యతేజ





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 4వ డివిజన్‌లో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న నీటి స్థాయిని పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను జంగల్ క్లియరెన్స్ చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఖాళీ స్థలాల పన్నులను యజమానులకు అందించాలని, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక డివిజన్లోని ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును, ప్రాథమిక పాఠశాలను కమిషనర్ సందర్శించి నిర్వహణ తీరునులు పరిశీలించారు. వీధికుక్కలకు సంబంధించిన సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వెటర్నరీ వైద్యున్ని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలోని చెత్తకుండీలు పాతవాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ నిర్మించిన ప్రకటనల బోర్డులు, సూచికలు, ఇతర సైన్‌బోర్డులను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. రోడ్డు పక్కన వదిలేసిన విద్యుత్ స్తంభాలను ఆ శాఖ అధికారులతో సంప్రదించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నగరపాలక సంస్థకు చెందిన పార్కు స్థలాలను గుర్తించి ప్రజలకు వినియోగంలోకి తీసుకొనిరావాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా కోవూరు

*(మొదటి పేజీ తరువాయి)*

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సాగునీటి కాలువలలో పూడికలు తీయించకపోయి ఉంటే ఇటీవల పడ్డ భారీ వర్షాలకు తమ పంట పొలాలు నీట మునిగేవన్న వైసీపీ సర్పంచులు విడవలూరు మండల సమావేశంలో అన్న మాటలను గుర్తు చేశారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక, కోవూరు నియోజకవర్గంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. రెండుసార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపు 3 వేల మందికి ఉపాధి కల్పిస్తూ ప్రజా సేవకు మారుపేరుగా ఉన్న ప్రశాంతి రెడ్డి పాలనలో కోవూరు ప్రశాంతంగా ఉందన్నారు. 2019లో ఈవీఎం ట్యాపరింగ్ కారణంగా ప్రసన్నకు 40 వేల మెజారిటీ వచ్చిందన్నారు. కేవలం 60 రోజులలో 1 లక్ష మంది టీడీపీ సభ్యత్వాలు తీసుకున్నారంటే ప్రసన్న చరిత్ర ముగిసినట్టేనన్నారు. ప్రసన్న సంస్కార రహితంగా మాట్లాడుతున్నారని వంశీకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. నిజాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిలకు టీడీపీ సీనియర్ నాయకులు కరకట్ట మల్లికార్జున సూచించారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి కూడా భయపడే పరిస్థితిని ఆయన గుర్తు చేశారు. మూడేళ్ళ క్రితం ఎంపీటీసీ ఎన్నికలలో ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అరాచకాలు ప్రజలు మరిచిపోలేదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే ప్రజలు చెప్పులతో తరిమి తరిమి కొడతారన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అధికారులను దుర్భాషలాడడం మానుకోవాలన్నారు. మండాలనికో షాడోను పెట్టి అక్రమాలకు పాల్పడ్డ ప్రసన్నకు మాట్లాడే అర్హత లేదని టీడీపీ నాయకులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు పేర్కొన్నారు. అవినీతి పరులను కొమ్ముకాసే ప్రసన్న తీరు మార్చుకోవాలని సూచించారు. కోవూరు టీడీపీ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ.. 16 నెలలు జైల్లో గడిపిన దొంగ నాయకత్వంలోని నాయకులందురు దొంగలేనన్నారు. మాజీ మంత్రి కాకాణిని ఉద్దేశించి కోర్టులో ఫైళ్ల దొంగన్నారు. వైసీపీ పాలనలో గ్రావెల్ దొంగలు, గంజాయి దొంగలు ఏకంగా అసాంఘిక శక్తులు రాజ్యమేలాయన్నారు. నిజాయతీపరులైన అధికారులు, నాయకులపై నోరు పారేసుకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కారుకూతలు కూస్తే ప్రజలు చెప్పులతో కొడతారన్నారు. చివరిగా టీడీపీ నాయకులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతిరహిత, క్యాన్సర్ రహితంగా మారుస్తూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజాహిత కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రసన్న కుమార్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# కెనాల్ వద్ద షాపులు ఏర్పాటు చేయొద్దు

*(మొదటి పేజీ తరువాయి)*



వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారని కలెక్టర్ కు తెలియజేశారు. ఆ ప్రాంతంలో లిదుకాణాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగడంతో పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, అంతేకాకుండా ఆ రోడ్డు ద్వారా ప్రయాణించే మహిళలకు కొంత అసౌకర్యంగా మారే అవకాశం ఉందన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో గ్రీనరీ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్, కార్పొరేటర్ కరిముల్లా, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్, జిల్లా యువజన అధ్యక్షుడు, 13 డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఏ నియోజకవర్గం లేనివిధంగా

# సర్వేపల్లి అభివృద్ధి చేస్తాం




*(మొదటి పేజీ తరువాయి)*

తనపై నోరు పారే సుకోవడం తగదన్నారు. ప్రతిప క్షంలో ఉన్నా.. ప్రజల కోసమే ఆలోచించామని అక్రమ మైనిం గ్‌ను అడ్డుకునేందుకు సత్యాగ్ర హ ఉద్యమాలు చేపట్టామన్నా రు. ఆ సమయంలో తనపైకి కాకాణి హిజ్రాలను పంపించా రని, మండల, తాటిపర్తి ప్రజలే వారికి బుద్ధి చెప్పారన్నారు. దాతల సహ కారంతో త్వరలో దక్షిణ కాలువ పూర్తి చేసి 4300 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో మూలన పడేసిన వ్యవసాయ, నీటి పారుదల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి మరల రైతులకు మేలు చేకూరేలా పథకాలను అందిస్తున్నామన్నారు. ప్యాకేజ్ వర్క్‌లో చేయకుండానే చేసినట్లు బిల్లులు చేసుకొని, కోట్ల రూపాయల దోచుకున్న మాజీ మంత్రి కాకాణి అందరు తనలాగే ఉంటా రని భ్రమపడుతున్నారని విమర్శించారు. త్వరలో సర్వేపల్లి నియోజక వర్గంతోపాటు, ఇందుకూరు పేట కూడా సుమారు రూ.వెయ్యి కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటిని కూడా అందించే పథకం త్వరలో తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, తాటిపర్తి నాయకులు బుజ్జం సుబ్బిరామిరెడ్డి, దేవళ్ళ ఆదిశేషారెడ్డి, తాళ్లపల్లి తిరుపాల్ రెడ్డి, బాల్రెడ్డి హనుమారెడ్డి, కసిరెడ్డి సుబ్బారెడ్డి, పార్లపల్లి రమేష్, కండే మస్తానయ్య, పల్లవరపు కృష్ణ పాల్గొన్నారు.

## ఘరానా దొంగ అరెస్ట్

*(మొదటి పేజీ తరువాయి)*

చేసిన చిన్నబజార్ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘరానా దొంగను అరెస్ట్ చేయడం జరిగిందని డీఎస్పీ చెప్పారు. అతని వద్ద నుంచి రూ.52 లక్షల విలువ చేసే 660 గ్రాముల బంగారు నెక్లెస్లు, హారంలను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ పేర్కొన్నారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో చిన్న బజార్ సీఐ కోటేశ్వరరావు, ఏఎస్ఐ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.



# ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎమ్మెల్యే సోమిరెడ్డి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో పొదలకూరు సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ హనీఫ్‌తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల వాక్ థాన్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. సీఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ ఈనెల 16నుంచి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది పాటించడంలేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు గార్లపాటిచే విజయదీపికలు పంపిణీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం 10వతరగతి విద్యార్థులకు సమకూర్చిన విజయదీపిక పుస్తకాలను మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్, ఈపాఠశాలకు కోటి రూపాయలకు పైగా మౌళికవసతులు, పారితోషికాలు, ప్రోత్సాహకాలు, తదితరాలను ప్రతిఏటా అందజేసే గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు చేతులమీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.మాలకొండరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు మాట్లాడుతూ.. టెన్త్ విద్యార్థులు పరిక్షల్లో మంచి మార్కులు సాధించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం సమకూర్చిన విజయదీపికలను శ్రద్ధగా అభ్యశించాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నివర్గాల విద్యార్థులు నాణ్యమైన, మెరుగైన విద్యపొందాలన్న లక్ష్యంగా తమవంతుగా తమ గార్లపాటి ఫౌండేషన్ ద్వారా అవసరమైన మౌళికవసతులు కల్పిస్తుండడంతోపాటు విద్యార్థులందరికీ ప్రతిఏటా నోటుపుస్తకాలు, యూనిఫారం దుస్తులు సమకూరుస్తున్నామని, దాంతోపాటు టెన్త్‌లో అధికమార్కులు సాధించినవారికి కార్పోరేట్ కాలేజిల్లో చదువుకునేందుకు లక్షరూపాయల వంతున తమ స్వంత నిధులు అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు పరిక్షల్లో మంచి మార్కులు సాధించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం అన్ని పాఠ్యాంశాలను క్రోడీకరించి విజయదీపికపేరుతో ప్రత్యేక పుస్తకంను నిష్ణాతులచేత రూపొందించి అందజేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వేణుగోపాల్‌నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు అధికప్రాధాన్యత ఇవ్వాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బాలికలకు సమాజంలో అందరూ అధికప్రాధాన్యత ఇవ్వాలని ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు షేక్ షకీలా, ఆర్.సుప్రజలు పేర్కొన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎల్ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఏ.వాని కూడా పాల్గొని ప్రసంగించారు. శుక్రవారం జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా వారు ప్రత్యేక అవగాహనా ర్యాలీ నిర్వహించారు. బాలికలను ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని, నేటి ఆధునిక సమాజంలో బాలికలను నిర్లక్ష్యం చేయకుండేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ప్రాధాన్యత ఇస్తుందని, పలు చట్టాలు అమలుచేస్తుందని వారు పేర్కొన్నారు. సమాజంలో అన్నిరంగాలల్లో పురుషులతోసమానంగా మహిళలు రాణిస్తున్నారని వారు గుర్తుచేశారు. బాలికలకు అందరూ ప్రాధాన్యత ఇచ్చి సాంకేతిక, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తే వారు భవిష్యత్తులో అత్యంత నిపుణులుగా తయారవుతారని, పాలకులవుతారని, సమర్ధవంతంగా విధులు నిర్వహించగలరని షకీలా, సుప్రజలు పేర్కొన్నారు. ఈ అంశాలగురించి ప్రజలకు అవగాహన కల్పించేలా వారు పలువురు మహిళలు, తమ చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్ర సహాయకురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కీటకజనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పరిధిలోని పొదలకూరు రోడ్డులోని జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్యకేంద్రంలోని లెకేవ్యూ కాలనీ 13వ వీధిలో చికున్‌గున్యా అనుమానిత కేసును శుక్రవారం సందర్శించారు. ఆ ప్రాంతంలో, ఇంటింటికి లార్వా సర్వే, ఫీవర్‌సర్వే, పిడిపి వర్క్ ఎల్ఓ కార్యకలాపాలు డ్రైడే ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలించారు. ఆ ప్రాంతంలో ప్రజలకు దోమ లార్వాపెరుగుదల నివారణ గురించి కీటకజనితవ్యాధుల నివారణ గురించిఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసువాలని నిద్రించు నప్పుడు దోమతెరలు వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ.జయరాం సిహెచ్ రామారావు, వి నందకుమార్ హెల్త్ అసిస్టెంట్, సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి సంస్కరణకు కార్యక్రమానికి హాజరవ్వాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు సంస్కరణ కార్యక్రమం కార్యక్రమానికి కావలి నియోజకవర్గం కావలి పట్టణ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు అవ్వాలని గొట్టిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. జలదంకి మండలం కట్టుపల్లి విగ్రహానికి ఉదయం 9 గంటలకు నివాళులు అర్పించి, అనంతరం కావలిలో ఏరియా వైద్యశాల దగ్గర ఉన్న ఆయన కాంస్య విగ్రహం దగ్గర పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వర్గీయకొండప నాయుడు స్వగ్రామం గట్టుపలిచింతల పాలనలో ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించి రక్తదానం శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు అక్కడే ఉన్న క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు కూడా ప్రారంభించిన ప్రారంభించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టి పార్టీ కొండాపనాయుడు అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# అప్పారావుపాళెంలో పశువైద్యశిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో శుక్రవారం స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్రుడు ఆధ్వర్యంలో పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలోని గోకులాలను ఆయన పరిశీలించారు. అనంతరం శిబిరంలో పశువులకు వైద్యపరిక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు అందజేశారు. పశువుల పెంపకం, వ్యాధులు, నివారణ చర్యలు, నట్టలనివారణ మందు తదితర అంశాలతోపాటు ప్రభుత్వం అమలుచేస్తున్న పశువుల సంక్షేమ కార్యక్రమాలు గురించి డాక్టర్ జయచంద్రుడు రైతులకు వివరించారు. రైతుల సందేహాలను ఆయన నివృత్తిచేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు, పశువుల యజమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నందవరంలో ఘనంగా గందోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ నజర్‌అలెం షహీద్ స్వామి గంధోత్సవం శుక్రవారం దర్గా కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ గ్రంథ ఉత్సవంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ గంగాధర్ మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ సమీపంలోని నలమూల నుండి భక్తులు గందోత్వంలో పాల్గొని స్వామి వారి కృపను పొంది తమ కోరికలను తీర్చమని షహీద్ బాబాను మొక్కుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గంధోత్సవం అనంతరం భక్తులకు బీడాను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. మీ ప్రాణాలు కాపాడుకోండి : ఎస్ఐ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరలాని దయచేసి తలకు హెల్మెట్ ధరించకుండా ఎవరు వాహానాన్ని నడపకండి ప్రమాదాల బారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోకండి అంటూ జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీ ఫున్నిసా వాహనదారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన జలదంకి హెల్మెట్ వాడకంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి. హెల్మెట్ దరిద్దాం కుటుంబానికి అండగా ఉందాం.. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం నిర్లక్ష్యం వద్దు హెల్మెట్ ముద్దు కొంచం ఆలోచించండి హెల్మెట్ ధరించండి అంటూ పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో కేవలం హెల్మెట్ లేని కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని నిర్లక్ష్యం వహించకుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనదారులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్‌లు తలకు రక్షణ కవచంగా పనిచేస్తాయని తలకు తీవ్రమైన గాయాలు, మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి అని పేర్కొన్నారు, హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వాట్సప్ గ్రూపుల్లో యాప్ల గురించి కూడా ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హరిబాబు, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోరక్ష మహాపాదయాత్ర



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని లస్సీ సెంటర్‌కు వచ్చిన సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సో మాగోపాల్ ఈ సందర్భంగా బుధవారపు బాలాజీ మాట్లాడుతూ.. భారతదేశం వ్యవసాయంగా ప్రధాన దేశం మన దేశానికి వెన్నుముక రైతు ఆ రైతుకు ఎన్ని ముఖ గోవు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గోవుపై ఆధారపడి ఉంది. వ్యవసాయంలో హరిత విప్లవం ఎక్కువ దిగుబడి రావాలని రసాయనిక ఎరువులు ఇషత్తుల్యమైన పురుగుల మందులు వాడడం వలన భూమిలో ఉన్న అనంత కోటి జీవరాసులు మాయమై సూక్ష్మ పోషకాలు లేక ప్రకృతి సిద్ధమైన చక్రాలు ధ్వంసమై భూమి పూర్తిగా నిస్సారంగా నిర్జీవంగా మారి పోషకాలు లేక నాణ్యమైన ఆహార పంటలు పండలేని స్థితికి భూమి చేరుకుంది ఎరువులు పురుగు మందుల వల్ల ఈ మట్టి పూర్తిగా కలిసియుతమై భూమి పూర్తిగా బంజారా భూమిగా మారి రాబోయే 20 సంవత్సరాల తర్వాత ఎటువంటి ఆహార పంటల పండకుండా నిర్వీరమైపోతుంది. మనం నివసిస్తున్న భూమిని కాపాడాలంటే ఒక ఆయుధం గో సంతతిని రక్షించడమే ప్రపంచంలో మేలు చేస్తున్న ఏకైక ప్రాణి గోవు మాత్రమే గోవు అన్నీ మతాల కులాల వారికి అవసరం గో సంతతి లేకపోతే మానవ మనుగుడికే ప్రమాదం ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రంగరాజులు నెల్లూరు వెంకటేశ్వర్లు లస్సీ సెంటర్ మిత్రమండలి పాల్గొన్నారు.

# ఆమంచర్ల గ్రామంలో పొలం బడి కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు, మండల వ్యవసాయధికారి ఎస్వి నాగమోహన్ పాల్గొని స్థానిక రైతు బాబురావు పొలంలో రైతులతో కలిసి వరి పంట మీద కొన్ని ప్రయోగాలు చేసి రైతులకు వివరించడం జరిగింది.ప్రయోగంలో వరి పొలంలో మిత్ర పురుగులను గుర్తించి వాటి యొక్క ఉపయోగలను రైతులకు వివరించి రైతులు విచక్షణ రహితంగా పురుగు మందులు ఉపయోగించడం వలన మిత్ర పురుగులు నశించి పంటకు హానిచేసే చీడ పీడలు నియంత్రణ చెయలేని విధంగా వృద్ధి చెంది పంటకు హాని కలిగిస్తున్నాయని కావున అవసరమైనప్పుడు మాత్రమే వ్యవసాయాధికారుల యొక్క సూచన మేరకు మాత్రమే పురుగు మందులు ఉపయోగించాలని తెలియజేశారు. తదుపరి సమగ్ర సస్యారక్షణ చర్యలను వివరించి రైతులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. తదుపరి సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా రైతులకు బ్రోమోడేయోలిన్ ఎలుక మందును ఉచితంగా పంపిణి చేసి ఉపయోగించే విధానాన్ని రైతులకు తెలియజేసి రైతులందరూ సామూహికంగా ఒకేసారి ఉపయోగించడం వలన పంటకు నష్ట పరిచే ఎలుకలను సమూలంగా నిర్మూలించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, స్థానిక నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** టీవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి ఆర్డిఓ ఆఫీస్ కాంపౌండ్‌లో ఉన్న బాలికల వసతి గృహం నందు జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా కోట వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథులు మాట్లాడుతూ.. బాలికల విద్య ఆరోగ్యం పరిశుద్ధత పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు అలాగే బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించడం జరిగిందని. అనంతరం బాలికలు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నేటి బాలలు రేపటి పౌరులు చదువు అనేది ఒక మనిషి యొక్క భవిష్యత్తును మార్చగల శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని, క్రమశిక్షణ తో చదువుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని దానికి ఎన్నో ఉదాహరణలు మనం చూస్తున్నామని తెలిపారు. బాలికల పట్ల సమాజంలోని అభిప్రాయాలను మార్చడానికి ఈరోజు ఒక వేదిక అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు సెక్రెటరీ గాదిరెడ్డి హరినాథ్, డాక్టర్ రమ్య వార్డెన్ ఓ.మంజుల, టి.సునీత, డి.ప్రసూన సి.శారద, జి.కళ్యాణి మురళీకృష్ణ, ఎస్కే జమీర్, వెంకటరమణయ్య, దాంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల పోస్టర్ ఆవిష్కరణ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్యాంపెయిన్ పోస్టర్ను కళాశాల ప్రిన్సిపల్ బీడీ దీన దయాల్ ఆధ్వర్యంలో విడవలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం.రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బీడీ దీన దయాల్ మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా కష్టపడి చదివి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యను ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అభ్యసించాలని, మీకు సమీపంలో ఉన్నటువంటి విడవలూరు ప్రభుత్వ కళాశాల నందు చేరాలని తెలుపుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల విద్య కోసం అత్యుత్తమ విలువలతో కూడిన విద్యను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందిస్తుందని, పిఆర్‌ఓల మాయ మాటలు విని డబ్బు పోసి ప్రవేట్ కళాశాలల్లో చదువు కోనవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో జాతీయ బాలికా దినోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఇందుకూరి పేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ నందు జాతీయ కిషోరి బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూలు హెడ్మాస్టర్ సరళ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అమ్మనమ్మ ఈ కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం స్కూల్ ప్రాంగణంలో జరిగింది. విద్య, ఆత్మరక్షణ, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మంజుల, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా ఒత్తిడి లేని చదువు ఉండాలి

- మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ బాబు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులకు ప్రణాళిక బద్దంగా ఒత్తిడి లేని చదువు ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా ఏ విధంగా చదువుకోవాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెట్నల్ సీఈఓ నాగేశ్వరరావు, హెడ్ మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదవాలని మానసిక వైద్యులు సూచించారు. మంచి ఫలితాలు రావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం ఫౌండేషన్, ఆర్‌వైఎస్ టీం సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కీర్తిశేషులు కృష్ణపట్నం పోర్టు మాజీ సీఈఓ అవినాష్ చంద్రాయ్, శివ గార్ల జ్ఞాపకార్థంగా నేస్తం ఫౌండేషన్, ఆర్‌వైఎస్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తుకూరు మండల కేంద్రం వేదికగా ఎంపీడీవో కార్యాలయం వెనుక వైపున ఖాళీ స్థలంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా క్రికెట్ టోర్నమెంటుకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాటుచేసిన నాలుగు టీములు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, అదాని ఫౌండేషన్, విహారి క్రికెట్ క్లబ్‌కి సంబంధించి టీ షర్టు ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ రక్తాన్ని సేకరించారు. రక్తదాన శిబిరంలో 153 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఈ శబరిమ నందు రక్తదానం చేసిన యువకులను సిఈఓతోపాటు పోర్టు అధికారులు గంట వేణుగోపాల్, రాజేష్ రంజన్, మృత్యుంజయ రామ్, అధికార పార్టీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు కోరెం ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్ వై ఎస్ టీం యల్లంగారి ఎల్లయ్య, కోడూరు రవి, వల్లికల సుధాకర్ సంయుక్తంగా అభినందించి సహకారం




అందించారు. ఈనేపథ్యంలో కార్యక్రమం ఏర్పాట్లను విజయ్, కళ్యాణ్, మోహన్ రావు, శ్రావణ్, ఉదయ్, అక్కయ్య గారి ప్రసాద్ పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా పోర్టు సిఈఓ మాట్లాడారు. యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సామాజ సేవా కార్యక్రమాలకు కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం ఎల్లప్పుడూ సహకారం ఇస్తూ ప్రోత్సాహాన్ని కల్పిస్తుందని సీఈఓ అన్నారు. యువకులు మంచి మార్గంలో నడుస్తూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుతున్నారని సీఈఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతే పోలీసుశాఖ లక్ష్యం




## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కెహెచ్ రామారావు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** సమాజంలోని మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కేసిహెచ్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు కస్తూరిదేవి ప్రభుత్వ బాలికల హై స్కూల్ మైదానంలో బొల్లినేని, రామచంద్రారెడ్డి, మురళీకృష్ణ నర్సింగ్ కాలేజీల విద్యార్థినీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో డీఎస్పీ పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైమ్‌లపై నర్సింగ్ కాలేజీ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణారెడ్డి, ఏహెచ్‌టియు సిబ్బంది వై.శ్రీహరి, డి.సతీష్, కె.ప్రసాద్, టీవీఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కండలేరు డ్యామ్ ముంపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ యాక్ట్

# జీవో నెంబర్ 98, 68 లను ఉల్లంఘించిన అధికారులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కండలేరు డ్యామ్ ముంపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ యాక్ట్ జీవో నెంబర్ 98, 68లను అధికారులు ఉల్లంఘిస్తున్నారు. బ్రిటీష్ కాలం నుండి 2000 సంవత్సరం వరకు లస్కర్లు లాక్ సూపర్వైజర్లు శాశ్వత ఉద్యోగులుగా కొనసాగారు. ప్రస్తుతం ఔట్సోర్సింగ్ విధానం తెచ్చి అధికారులు ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న 1000 లస్కర్లను కండలేరు నిరుద్యోగులకు శాశ్వత ఉద్యోగులుగా కేటాయించాలని తెలుగు గంగ ఎస్‌ఈ రాధాకృష్ణారెడ్డికి బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 98 ప్రకారం ప్రాజెక్టులో వేకెన్సీలలో 50శాతం ముంపు వాసులకు కేటాయించాలని ఉంది దానికి అనుబంధంగా జీవో నెంబర్ 68 ద్వారా ప్రభుత్వం తీసుకువచ్చి ఇరిగేషన్ సర్కిలలో ముంపు వాసులకు త్వరితగతిన ఉద్యోగ వసతి కల్పించమని పేర్కొన్నారు. మొదటి సీనియారిటీ జాబితా 2010 సంవత్సరంలో రెండవ సీనియారిటీ జాబితా 2014 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రూవల్ చేసి వీరికి ఉద్యోగాలు కేటాయించమని చెప్పింది. అయితే అధికారులు అవగాహన లోపం వలన వేకెన్సీలలో 50శాతం ముంపు వాసులకు కేటాయించమని ఉంటే దానిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన సీనియారిటీ జాబితాలో 50శాతం



ఉద్యోగాలని అధికారులు అవగాహన లోపంతో జీవోలను ఉల్లంఘిస్తున్నారు. జీవో నెంబర్ 98, 68ల ప్రకారం కండలేరు నిర్వాసితులకు ఉద్యోగ వసతి కల్పించాలి. లేదా ప్రతి అవార్డుదారుడికి ఆర్ అండ్ ఆర్ యాక్ట్ ప్రకారం ఉపాధి కల్పించ లేనప్పుడు 25లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, ఏవి సుబ్బయ్య, నీలి శెట్టి లక్ష్మణరావు, ముని సురేష్ ముంపు నిర్వాసితులు పాల్గొన్నారు.

# నాగుల శిలా ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో అశ్వర్థ నారాయణ కళ్యాణం, జంట నాగులశిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. నాగులశిలా ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యేకు స్థానికులు,



భక్తులు ఇతరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం దేవుని ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని త్వరలో ఒక కోటి 70 లక్షలతో ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటుపల్లి రాజకుమార్, ఉప్పుటూరు బాల గురుస్వామి, వెంకట్రావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి కనకపట్నం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాద్ తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాలంలోనే కావలి పట్టణ ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా పనులు చేస్తున్నారని ఆ ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని వారు తెలిపారు. జనవరి 23వ తేదీన కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరును నామకరణ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా జీవోను విడుదల చేసిన సందర్భంగా కావలి పట్టణంలోని శుక్రవారం సాయంకాలం ఐ లవ్ ఐకాన్ సెల్ఫీ పాయింట్ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి పట్టణంలోని కూటమి నాయకులు మాగుంట పార్వతమ్మ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## అప్పుల బాధతో వ్యక్తి బలవన్మరణం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** అప్పుల బాధలు తాళలేక వ్యక్తి బలవన్మరణంకు పాల్పడిన ఘటన మండలంలోని మరుపూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు పొదలకూరు



మండలం, మరుపూరుకి చెందిన ఆకురాతి కోటేశ్వరరావు (40) అప్పుల బాధతో శుక్రవారం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చికిత్స నిమిత్తం పొదలకూరు సిహెచ్‌సీకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తోంది.

# సింహపురి సింహానికి ఘన నివాళి

● స్వర్గీయ రామకృష్ణారెడ్డి 26వ వర్ధంతి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ముత్తుకూరు బస్టాండ్, విఆర్సి సెంటర్ వద్ద బిజెపి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ సిహెచ్ రామకృష్ణారెడ్డి ఆశయాలను సాధించడమే మా లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి తెలిపారు. సింహపురి సింహం, ప్రజల కోసం సైనికుడిలా పనిచేసిన రామకృష్ణారెడ్డి దైవసమానమైన వ్యక్తి అని కొనియాడారు. 'మహనీయుడిగా ప్రజల కోసం మార్గదర్శకుడిగా నిలిచిన రామకృష్ణారెడ్డి చూపిన మార్గంలో నడుస్తూ, వారి ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడమే నిజమైన నివాళి' అని పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డి జీవితం, సేవలు, ప్రజల పట్ల ఆయన చూపిన ఆత్మీయత అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని వంశీధర్ రెడ్డి తెలిపారు. 300 మంది నిరు పేదలకు అన్నదానం చేయడం జరిగింది. జోహార్ స్వర్గీయ రామకృష్ణారెడ్డి అంటూ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి అనుబంధ సంస్థలు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అపుస్మా ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్ట్ -విజేతలకు బహుమతీప్రధానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని బీఎస్‌ఆర్ జూనియర్ కాలేజి, రెయిన్‌బో హైస్కూల్లో శుక్రవారం అపుస్మా ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంగా టాలెంట్ టెస్ట్ నిర్వమిస్తుంటారు. ఈదపాకూడా నిర్వహించగా 78మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ, ద్వితి, తృతియ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదుబహుమతులు, మెమొంటోలు, సర్టిఫికేట్లను ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సిఐ జి.గంగాధర్ చేతులమీదుగా అందజేశారు. ప్రథమస్థానం సంగం వికాస్ ఇంగ్లీష్‌మీడియం స్కూలు విద్యార్థి పి.మహీధర్, ద్వితియస్తానం ఆత్మకూరు ప్రగతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థి కె.ప్రవీణ్‌ప్రగతి, తృతయస్థానం అనంతసాగరం శాంతి నికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థి బి.లహరిలు పొందగా వారికి బహుమతులందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం విద్యార్థులకు బహుళప్రయోజన కరమన్నారు. కార్యక్రమంలో ఎంఎంటిఎస్‌ఈ కన్వీనర్ రమణారెడ్డి, అపుస్మా జిల్లా కార్యదర్శి ఎస్.రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి, కార్యదర్శి మల్లికార్జుననాయుడు, కోశాధికారి వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.



# బాలికల సమగ్రాభివృద్ధి అందరి లక్ష్యంగా భావించాలి : డాక్టర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బాలికల సమగ్రాభివృద్ధి, వికాసం అందరి లక్ష్యంగా భావించాలని నెల్లూరు జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా స్తానిక గురుకుల బాలికల పాఠశాలలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఖాదర్‌వలీ మాట్లాడుతూ.. దేశంలో బాలికల సమగ్రాభివృద్ధికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గర్ల్‌చైల్డ్‌డెవలప్‌మెంట్‌మిషన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వమిస్తుందన్నారు. బాలికల సంపూర్ణ ఎదుగుదలకు అనేకరకాల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ళ హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజికెదుగుదల అంశాలపై అవగాహన కల్పిస్తుందన్నారు. బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారని ఆయన తెలిపారు. మూఢనమ్మకాలు, వరకట్నం తదితరాలు సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యలని, అందుకు తల్లిదండ్రులు భయపడుతుంటారని ఆయన పేర్కొన్నారు. బాలికలు తమ హక్కులపట్ల అవగాహన కల్పించడానికి, లింగవివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారతకోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవ లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. బాలికలపై లైంగికవేధింపులు అధికమవుతున్నాయని, బాలికాసాధికారత వస్తేనే వీటికి పరిష్కారమన్నారు. విద్య ఏకైక మార్గమని, బాల్యవివాహాలు నియంత్రించాలని డాక్టర్ ఖాదర్‌వలీ కోరారు. ఈసదస్సులో అర్బన్‌పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, జిల్లా టిబి కోఆర్డినేటర్ శ్రావణ్, ఎంపిహెచ్‌యివో ఎస్.సుధాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ కామేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# డ్రైవర్ల అప్రమత్తతతో ప్రమాదాల నివారణ సాధ్యం

- రోడ్డుభద్రత సమిష్టి లక్ష్యం
- కొండంత చికిత్సకన్నా గోరంతజాగ్రత్త ప్రయోజనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుప్రమాదాల నివారణకు డ్రైవర్ల అప్రమత్తత అత్యంతావశ్యకమని, రోడ్డుభద్రత అందరూ సమిష్టిలక్ష్యంగా భావించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆత్మకూరులోని శ్రీనివాసాఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాల్లో భాగంగా స్థానిక మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. గాయత్రిస్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఆర్టీసీ డ్రైవర్లు, స్కూల్‌బస్‌ల డ్రైవర్లతో జరిగిన ఈ సదస్సులో ఎంవిఐ ఎం.రాములు, అతిథులుగా పాల్గొన్న స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.గంగాధర్, స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ షేక్ కరిమున్నీసా బేగమ్‌లు ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం జాతీయస్తాయిలో ప్రతిఏటా రోడ్డుభధ్రతామాసోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. అందరూ సురక్షితప్రయాణాలు సాగించాలని, ప్రమాదరహిత సమాజం సాగాలని, అందుకు ప్రధానంగా జాగ్రత్తలు పాటించాల్సింది వాహనాల డ్రైవర్లేనని వారు పేర్కొన్నారు. రోడ్డు,వాహనాలకండిషన్, డ్రైవర్ జ్గాత్తలు ప్రమాదాలకు కారణాలుగా ఉంటాయని, అయితే డ్రైవర్లు వాహనాల కండిషన్ చూసుకోవాలని, రోడ్డు పరిస్థితికనుగుణంగా వాహనాలను నడపాలని, రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని వారు పేర్కొన్నారు. డ్రైవర్లు మానసికప్రశాంతతో వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ.. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, మితిమీరిన వేగం అనర్ధదాయకమని, అధికంగా ప్రయాణీకులను, విద్యార్థులను వాహనాల్లో ఎక్కించుకోరనాదని, రోడ్డుపై సూచికలను గమనించాలని, మానసిక వత్తిడికి గురికారాదని, వ్యక్తిగత సమస్యలను గురించి డ్రైవింగ్‌చేసే సమయంలో ఆలోచించరాదని వారు సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్‌లు వాహనాలు నడపరాదని కూడా వారు జూచించారు. అనేక ప్రమాదాలు జరిగిన వివరాలను సిఐ ఉదాహరణగా వివరించి జాగ్రత్తలు తెలిపారు. ద్విచక్రవాహనకారులు హెల్మెట్లను తప్పకుండా ధరించాలని వారు సూచించారు. ఏదేని ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు వాహనాలను విడిచి పారిపోరాదని, ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించాలని, లేదా 108 వాహనానికి సమాచారం ఇవ్వాలని, అలాచేసేవారికి ప్రోత్సాహకబహుతులుంటాయని పేర్కొన్నారు. లైసెన్సులులేని వారు వాహనాలు నడిపితే వారితోపాటు వాహనాల యజమానులపై కూడా కేసులుంటాయని పేర్కొన్నారు. అందరూ పరిస్థితులను అర్థంచేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా అవగాహన పెంపొందించుకొని ఆప్రకారం జాగ్రత్తలు పాటించాలని రాములు, గంగాధర్, కరిమున్నీసాబేగమ్‌లు కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్‌మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునరెడ్డి, ఆర్టీసీ సిఐ రాజకుమార్, శ్రీనివాసాస్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లురెడ్డి, నలందస్కూల్ కరస్పాండెంట్ ఇ.భాస్కరరెడ్డి, ఆర్టీసీ, స్కూల్ వాహనాల డ్రైవర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# వీర్లగుడిపాడు సర్పంచ్ చెంచురత్నం మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, తెలుగుదేశం నాయకుడు గొడుగులూరు చెంచురత్నం నాయుడు(50) శుక్రవారం గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఆయన వైద్యపరిక్షల కోసం ఆత్మకూరులోని ఓ ప్రవేటు వైద్యశాలకు రాగా అక్కడ గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు. చెంచురత్నంనాయుడు మృతితో కుటుంబం శోకసంద్రంలో ఉండగా గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. ఆయన గతంలో ఐదేళ్ళు గ్రామ ఉపసర్పంచ్‌గా వ్యవహరించగా గత మూడేళ్ళుగా సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఆయన ఆకస్మిక మరణసమాచారం తెలియగానే రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసి ఆయన మృతికి ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులను సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని ఆనం పేర్కొన్నారు. చెంచురత్నంనాయుడు మృతికి రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, సంగం మండల తెలుగుదేశం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి తదితరులు ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## మహిళా చట్టాలపై అవగాహన అవసరం : ఎస్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సమాజంలో బాల బాలికలతో పాటు మహిళలకు కూడా మహిళా చట్టాలపై అవగాహన అవసరమని మర్రిపాడు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బాలికలకు సైబర్ క్రైమ్స్, బాల్య వివాహాలు, పోలీస్ హెల్ప్ లైన్స్ గురించి, బాలికలకు అవగాహన కల్పించారు. ఎప్పుడైతే బాలికలు విద్యను అభ్యసించి ముందుకు వెళ్తారో అప్పుడే రాబోయే రోజుల్లో వారి కుటుంబాలు వారి పిల్లలు ఉన్నత స్థాయిలో ఉంటారని గుర్తు చేశారు. అనంతరం విద్య పట్ల పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## అతిధులకు ఘనసన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శుక్రవారం జాతీయ రోడ్డుభధ్రతా వారోత్సవాలను ఘనంగా విజయవంతంగా నిర్వహించారంటూ అతిధులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. వారోత్సవాల సదస్సులో అతిధులుగా మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు, సీఐ జి.గంగాధర్, ఆర్టీసీ డిఎం షేక్ కరిమున్నీసాబేగమ్, ఆర్టీసీ సిఐ రాజకుమార్, అసిస్టెంట్ మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునరెడ్డి, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకట సుబ్బయ్య, శ్రీనివాసా, గాయత్రి స్కూల్స్ కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లురెడ్డి, కోటేశ్వరరెడ్డిలను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.



# ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

బోగోలు, మేజర్‌న్యూస్ : బోగోలు మండలం ఎస్సి పాలెం పంచాయితీలోనీ మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం అంతర్జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సి,హెచ్, సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 6, 7, 8 తరగతి చదువుతున్న బాల, బాలికలతో కలిసి భేటీ బచావో, బేటి పడావో నినాదంతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ సుదర్శన్ మాట్లాడుతూ.. ఆడపిల్లను చదివించండి, ఆడపిల్లను ఎదగనివ్వండి అని, మగవారికి పోటీగా ప్రతి రంగంలో ఆడవారు పని చేస్తున్నారని, తల్లితండ్రులు ఆడపిల్లలను బాగా చదివించి వారిని అన్ని రంగాలలో అభి వృద్ధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు జి.సుభాషిని, డి.పుష్పలత, టి.శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీ సిఈఓ తనిఖీలు



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలో నెల్లూరు జడ్పీ సీఈఓ విద్యారమ మండల పరిషత్ కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఎంఎస్ఎంఈ సర్వే, పిపిసిఎస్ సర్వే, లిటరసి సర్వే, మిస్సింగ్ సిటిజెన్ సర్వేలపై రివ్యూ చేయడం జరిగింది. సైదాపురం మండలం అన్ని విషయాలలో ముందంజలో ఉండి పని చేస్తున్నారని ప్రశంసించారు. అలాగే అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో రివ్యూ చేస్తూ పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పంచాయతీ పాలన పట్ల పంచాయతీలలో సమస్యల పట్ల చర్చించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు జారీ చేశారు. అనంతరం వెలుగు సిబ్బంది జరుగు ఉల్లాస కార్యక్రమం పెద్ద వారిని అక్షరాసులుగా చేయు కార్యక్రమంకు సంబంధించి క్యాలెండర్ ఆవిష్కరించి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఇదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉప్పుటూరులో 17వరోజు ప్రారంభమైన గడపగడపకు



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ మండల పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో 17వ రోజు గడపగడపకు ప్రారంభం చేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో వారికి నెల్లూరు రూరల్ మండలంలోని ఉప్పుటూరు గ్రామస్తులు స్వాగతం పలుకుతూ వారికి బ్రహ్మానందం పట్టారు. అనంతరం వారు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే కలిగిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో బాలికల దినోత్సవం




మర్రిపాడు, మేజర్‌న్యూస్ : మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మర్రిపాడు ఎంఈఓ-2 ఈ.ధనలక్ష్మి, నందవరం కాంప్లెక్స్ హెడమాస్టర్ శ్రీనివాసులు, నందవరం మహిళ పోలీస్ సీహెచ్ సుభాషిణి, ముఖ్య అతిథులుగా పాల్గొని బాలికల దినోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా బాలికలకు సైబర్ క్రైమ్స్, బాల్య వివాహాలు, పోలీస్ హెల్ప్ లైన్స్ గురించి, బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు విద్యాభ్యాసం చేయడం పట్ల ప్రయోజనాలను తెలియజేశారు. రాబోయే రోజుల్లో బాలికలు విద్యను అభ్యసించకపోతే వచ్చేటటువంటి నష్టాలను కూడా గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో బాలికలు విద్య పట్ల శ్రద్ధ చూపడం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజ్జంపల్లి పొలాల్లో బారీ కొండచిలువ

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని బిజ్జంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని వ్యవసాయ పొలాల్లో శుక్రవారం బారీ కొండచిలువ దర్శనమిచ్చింది. పాఠశాల ప్రహరి సమీపంలోని పొలంలో కొండలపై వరికోత మిషన్లో ఇరుక్కుని వుండడం రైతులుగమనించి చంపివేశారు. విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకొని పాఠశాల ప్రహరీగోడ ఎత్తుపెంచాల్సిన అవసరం వుందని పలువురు రైతులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్ఎం నాయక్‌కు విన్నవించారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం

## ఇంటిపై పడ్డ విద్యుత్ స్తంభం



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని చాకలవీధిలో శుక్రవారం శిథిలా వస్థకు చేరిన ఓ విద్యుత్ స్తంభం ఇంటి గోడపై కూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే సిబ్బందికి సమాచారం అందించడంతో వారు విద్యుత్ సరఫరా నిలిపేశారు. అనంతర నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. స్తంభం అడుగు భాగం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని. ఏ సమయంలోనైనా కూలుతుందని, స్తంభాన్ని మార్చాలని గత వారం రోజులుగా సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, ఎవరివో ఒకరివి ప్రాణాలు పోతేగాని వారు పట్టించుకోరా అంటూ ఆ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన బిఎల్ఓ కే.నాగార్జున



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పురపాలక సంఘంలో బిఎల్‌వోగా పనిచేయుచున్న కోసూరి నాగార్జున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు నేషనల్ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా 114 కావలి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నెంబర్ 129లో బిఎల్ఓగా పనిచేయుచున్న కోసూరి నాగార్జున ఉత్తమ ఎన్నికల జాబితా రూపొందించు విషయంలో అవార్డు గ్రహీతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని. నేషనల్ ఓటర్స్ డే జనవరి 25వ తేదీన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నారు.

## 27నూతన బస్ సర్వీస్ ఏర్పాటు

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్ధం డిపోనుండి ఈనెల 27న విజయవాడకు నూతన బస్ సర్వీస్ ఏరాపటుచేసి నడపనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసర్వీస్ ప్రతి రోజు ఉదయం 7.30 గంటలకు బయలు దేరి ఎస్ఆర్ పురం, డీజీపేట, సీఎస్ పురం, మొగళూరు, కనిగిరి మీదుగా విజయవాడ వెళ్తుంది. అ న్నారు. తిరిగి అదే మార్గంలో రాత్రి విజయవాడలో 8.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం డిపోకు చేరుతుం దన్నారు. సర్వీసనెంబర్ 43890కు రిజర్వేషన్ సౌకర్యం కల్పిం నామన్నారు. ఈ సర్వీస్ను ఆప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని డిపో అభివృద్ధికి సహకరించాలన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పని సరి



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని స్థానికసి ఎస్ఐ ఎన్.వెంకట్రావ్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలో పోలీసు సిబ్బంది, ప్రజలతో కలసి హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకుని హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ సమయంలో ఏకాగ్రత వుంచాలన్నారు. సమస్యలపై దృష్టి పెట్టరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, వాహనాల ధృవపత్రాలు అందుబాటులో వుంచుకోవాలని కోరారు. ఏవాహనంలో నైనా సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఏ.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంక్ సిబ్బందిచే స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం




ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని గండిపాళెం గ్రామంలో ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది శుక్రవారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బస్ స్టాండ్ సెంటరులో బ్యాంక్ మేనేజర్ శోభన్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది చీపురుపట్టి సెంటరుతోపాటు, వీదులు శుభ్రపరచారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా వుంచుకుంటే వ్యాదులు సోకకుండా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, అమిమ్, చిన్నఖాశిం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా బాధ్యతలను నిర్వహించండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నేటి విద్యార్థులే రేపటి ఉత్తమ పౌరులుగా నిలిచి ప్రజాస్వామ్య పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 21న 117 నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రాంగణంలో క్విజ్, ఎస్సే రైటింగ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ శుక్రవారం శుభాకాంక్షలతో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను గురించి విద్యార్థులలో చైతన్యం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు పోటీలను నిర్వహించామని తెలిపారు. విజేతలుగా నిలిచిన 21 మంది విద్యార్థులతో కమిషనర్ మాట్లాడుతూ.. వారి భవిష్యత్ ఉన్నత ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు 5, 4, 3వేల రూపాయల నగదు బహుమతులు, ప్రోత్సాహక పత్రాలను




కమిషనర్ అందించి విద్యార్థులంతా పోటీ తత్వాన్ని అలవర్చుకొని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ షఫి మాలిక్, ఎంఈఓ తిరుపాలు, ఈడిటి ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు, చక్రపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాడిరైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోని పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపర్తి గ్రామంలోని పశువైద్యశాల వద్ద జరిగిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, ముందుగా గోపూజ చేసి, లేగ దూడల ప్రదర్శన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 31వ తేది వరకు జరిగే ఈ పశు వైద్య శిబిరాల్లో వైద్య చికిత్సలతో పాటు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులను గతంలో మేకల గొర్రెలకు మాత్రమే పంపిణీ చేసేవారని ఇప్పుడు అన్ని పశువులకు తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అలాగే మండలంలో 40 గోకుల షెడ్లను 90శాతం సబ్సిడీతో అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని 62 ఎకరాల్లో బహువార్షిక పశుగ్రాసం కోసం రైతులకు పూర్తి రాయితీ అందజేస్తున్నట్లు వెల్లడించారు. పశువులకు రాయితీ యద ఇంజక్షన్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 30కు పైగా ఆవు దూడలు, గేదె దూడలు అందాల పోటీలను నిర్వహించి విజేతలైన వెన్నపూస రాజగోపాల్‌రెడ్డి, తల్లిక వేణు, సంగన వసంత్, మన్నవరపు మనోహర్ బహుమతులు అందజేశారు. ఉచిత పశు వైద్య శిబిరానికి రైతులు, ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి కే.రమేష్ నాయక్, డీఎల్‌డీఏ ఈవో శ్రీనివాసరావు డిడి నాగమణి ఏడి కే.అరుణ పశువైద్యాధికారులు రాధిక శిరీష మురళీ కృష్ణారెడ్డి మల్లికార్జున కృష్ణారెడ్డి శిఖామణి టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు, మల్లికార్జన్ నాయుడు, బి.హనుమారెడ్డి, పల్లవరపు కృష్ణ పాల్గొన్నారు.

# ఎన్‌సీడీసీ సర్వే పక్కాగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్‌సీడీసీ నోడల్ అధికారి శ్యామలరావు వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఎన్‌సీడీసీ 3.0 సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్‌సీడీసీ నోడల్ అధికారి శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము సిడిఎన్‌సీడి 3.0 సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఏఎన్ఎం, ఆశ, సిహెచ్‌ఓ ఒక టీంగా ఏర్పడి ప్రతిరోజు తప్పనిసరిగా ఐదు ఇల్లు సర్వే పూర్తి చేయాలని, ఆయా ఇళ్లల్లో 18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా పరీక్ష చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ఎన్‌సీడీసీ 3.0లో క్యాన్సర్ స్క్రీనింగ్, మెంటల్ హెల్త్‌ని కొత్తగా యాడ్ చేయటం జరిగిందని, క్యాన్సర్ స్క్రీనింగ్‌ని ఇంత భారీ స్థాయిలో దేశంలో చేస్తుంది ఒక్క ఆంధ్రప్రదేశ్ అని, దేశ మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని, కావున ఎన్‌సీడీసీ 3.0 సర్వే సంఖ్యాపరంగానే కాకుండా గుణాత్మకంగా కూడా చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, దీన్ని నిరంతరం వైద్యాధికారులు పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో



సిబ్బంది గుర్తించిన సస్పెక్ట్ కేసులను వైద్యాధికారులు ప్రతి గురువారం ఎఫ్ పీసీ క్యాంపుల్లో పరీక్షించి అవసరమైన వారిని తగిన పరీక్షలతో పింకు కార్డులో నమోదు చేసి రిఫరల్ ఆసుపత్రులక పంపించవలసిందిగా ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుజాత మాట్లాడుతూ.. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఎన్‌సీడీసీ 3.0 సర్వే ప్రణాళిక ప్రకారం తప్పనిసరిగా కేటాయించిన ఇల్లును ఎట్టి పరిస్థితులను పూర్తిచేసి, రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయవలసిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎన్‌సీడీసీ కన్సల్టెంట్ రాజ్ కుమార్, డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్, డిస్టిక్ ప్రోగ్రాం అసోసియేట్ డాక్టర్ వాసవి, అదనప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదరవల్లి, జిల్లా ఎమునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమా మహేశ్వరి, ఎన్‌సీడీసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కావలి డాక్టర్ బిజిత, కందుకూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ రజిని, ఎఫ్‌పిసి నోడల్ ఆఫీసర్ డాక్టర్ పిఎల్ దయాకర్, డీపీఎంఓ డాక్టర్ ఎం.రమేష్, డెమో కే.కనకరత్నం, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్‌ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కొండబిట్రగుంటకు సంబందించిన హుండీల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. హుండీల లెక్కింపు కార్యక్రమం నందు కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణయ్య అధ్వర్యంలో లెక్కింపు చేశారు. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా గండవరం గ్రూపు టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి ఉమా భాయ్, దేవస్థాన మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి హాజరయ్యారు. హుండి లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కావలి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మి నారాయణ మరియు బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు సైతం పాల్గొన్నారు. పై విషయం గురించి కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ.. హుండీ ఆదాయం రూ.11,07,040/- వచ్చిందని 90 రోజులకు గాను ఈ మొత్తం వచ్చింది అని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ : ఎంఈఓ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంకట్రాపు పల్లె, ఉదయగిరి ఉర్దూబిసీ కాలనీ తెలుగు, ఉర్దూ, వెంకట్రావుపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంఈవో-2 తోట శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో మాదిరి ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు తయారుచేసి నివేదించామన్నారు. విద్యార్థులకు సులభరీతిలో బోధనచే అలన్నారు. విద్యార్ధి సామర్థ్యాలు వుండేలా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, రికార్డులు, మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు.

